## 327 వ అధ్యాయం

## ٣٢٧ - بَابُ النَّهْيِ عَنِ الْفُحْشِ وَبَذَاءِ اللِّسَانِ

## అశ్లీలపు మాటలు పలుకరాదు, దుర్భాషలాడరాదు

١٧٣٦ - عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَيْسَ الْمُؤْمِنُ بِالطَّعَّانِ، وَلا اللَّعَّانِ، وَلا الْفَاحِشِ، وَلا الْبَذِيِّ» رواه الترمذي وقال: حديثٌ حسنٌ.

1736. హజ్రత్ ఇబ్నె మస్‌వూద్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విశ్వాసి దెప్పి పొడిచేవాడు, శాపనార్థాలు పెట్టేవాడు, అశ్లీలపు మాటలు మాట్లాడేవాడు, దుర్భాషలాడేవాడు కాడు.

(తిర్మిజీ దీనిని వెలికితీసి హసన్ కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు.)

(సుననె తిర్మిజీలోని బిర్ర్, సిలా అధ్యాయాలు)

١٧٣٧ - وَعَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «مَا كَانَ الْفُحْشُ فِي شَيْءٍ إِلَّا شَانَهُ، وَمَا كَانَ الْحَيَاءُ فِي شَيْءٍ إِلَّا زَانَهُ» رواه الترمذي وقال: حديثٌ حسن.

1737. హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఏ వస్తువులోనయినా అశ్లీలం ఉంటే అది దాన్ని లోపభూయిష్టంగా మారుస్తుంది. ఏ వస్తువులోనయినా వ్రీడ ఉంటే అది ఆ వస్తువును అందంగా మలుస్తుంది. (తిర్మిజీ దీనిని ఉల్లేఖించి హసన్ కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు.)

(సుననె తిర్మిజీలోని బిర్ర్, సిలా అధ్యాయాలు)